


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


ఎల్‌నినో ప్రభావం.. పంటల మార్పిడిపై సీఎం దృష్టి




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 170 పేజీలు - 08 వెల - 05/-

గురువారం 18-06-2026


# అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ ను పరామర్శించిన పవన్ కళ్యాణ్

- వరంగల్ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

- అభిమాని కోరికను గౌరవించి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు



- జన్యుపరమైన అనారోగ్యంతో పోరాడుతున్న హనుమకొండకు చెందిన నిరంజన్
- ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. తల్లిదండ్రులకు భరోసా..
- వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం
- నిరంజన్ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి తీర్థప్రసాదాలు అందజేత

మిగతా 2లో

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరుదైన డి.ఎన్.డి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ ఎదుగుదల లేని స్థితిలో, మంచానికే పరిమితం అయిన యువ అభిమాని కోరికను మన్నించి స్వయంగా అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక భరోసాతోపాటు భగవంతుని తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం హనుమకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన 17 ఏళ్ల నిరంజన్ అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. తన చివరి కోరికగా శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలవాలని అభిలషించారు. తెలంగాణ జనసేన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు బుధవారం స్వయంగా నిరంజన్ ఇంటికి వెళ్లారు. అతన్ని దగ్గరకు తీసుకుని పరామర్శించారు. తల్లిదండ్రులు శ్రీ పొనుగోటి రాంగోపాల్, శ్రీమతి మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు? అతన్ని కాపాడుకోవడానికి ఏం చేయొచ్చు అన్న విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని భగవంతుడి ఆశీస్సులు బాబుకి ఉంటాయని చెప్పి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు.

## ఎల్‌నినో ప్రభావం.. పంటల మార్పిడిపై సీఎం దృష్టి

- పంటల మార్పిడి అవకాశాలను పరిశీలించాలని సూచన
- ప్రకృతి సేద్యం వైపు రైతులను ప్రోత్సహించాలని ఆదేశం
- పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై సమావేశాలకు నిర్దేశం

## విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్!!

- తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు 1.62 శాతం డీఏ పెంపు
- రాష్ట్రవ్యాప్తంగా 70,804 మంది సిబ్బందికి ప్రయోజనం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. వారి కరువు భత్యాన్ని (డీఏ) 1.62 శాతం పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70,804 మంది ఉద్యోగులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరాలను వెల్లడించారు.

మిగతాది 2లో

## కేసీఆర్ తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తే...: కవిత సమాధానం ఏమంటే?



2లో

- కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతో రాజీపడే ప్రసక్తే లేదన్న కవిత
- బీఆర్ఎస్ ఒక ముగిసిన అధ్యాయమని, ఆ పుస్తకాన్ని తాను మూసేశానని వ్యాఖ్య
- తన కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'తోనే రాజకీయ ప్రయాణం కొనసాగిస్తానన్న కవిత

## తరగతి గదుల్లో రాష్ట్ర భవిష్యత్ ?



ప్రతి నియోజకవర్గానికీ ఓ పాఠశాల : సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

- రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం
- రాష్ట్రంలోని లక్ష?లాది మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్య
- అడ్మిషన్ల పెంపులో ఉపాధ్యాయుల పాత్ర అమోఘం

మిగతాది 2లో

రంగారెడ్డి :- తెలంగాణ భవిష్యత్ అద్దాల మేడలు, రంగుల గోడల్లో లేదనీ, తరగతి గదుల్లోనే ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. విధ్వంసమైన విద్యా వ్యవస్థను వికాసం వైపు నడిపించడంలో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బస్సును సీఎం పరిశీలించారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీలు,ఎమ్మెల్యేలతో కలిసి హెలిప్యాడ్ నుంచి స్కూల్ ప్రాంగణం వరకు ఆయన స్కూల్ బస్సు లోనే ప్రయాణించారు. స్కూల్ ప్రాంగణానికి చేరుకున్న అనంతరం పైలాన్ ఆవిష్కరించి, స్కూల్ మేనేజ్‌మెంట్



2

## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

- ట్రంప్ ప్రకటనతో అంతర్జాతీయంగా చర్చ
- అమెరికా-ఇరాన్ ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- ఒప్పందం ఇంకా తుది రూపం దాల్చలేదన్న అమెరికా అధ్యక్షుడు
- ఇరాన్ ప్రవర్తనపై కూడా ఘాటు వ్యాఖ్యలు
- ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు సందర్భంగా వ్యాఖ్యలు

## ప్రధాని మోదీని పొగడ్తలతో ముంచెత్తిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

- ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో ప్రధాని మోదీపై ట్రంప్ ప్రశంసలు
- మోదీ ప్రశాంతంగా, కూల్‌గా ఉంటారని వ్యాఖ్య
- నిర్ణయాలు తీసుకోవడంలో మోదీ ఒక 'టోటల్ కిల్లర్' అని కొనియాడిన ట్రంప్
- మోదీ-ట్రంప్ భేటీ కోసం ఎదురుచూస్తున్నామన్న అమెరికా రాయబారి



2

ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ-7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు

## మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ

: 'మోస్ట్ వాంటెడ్' మహిళా నేత శకుంతల

- రెండు దశాబ్దాలుగా కీలకంగా వ్యవహరించిన శకుంతల అలియాస్ పుష్ప
- కోల్‌కతా పోలీసుల ముందు తుపాకీ, తూటాలతో లొంగిపోయిన శకుంతల
- తుపాకి పట్టుకోవడం కంటే ప్రశాంతంగా జీవించడం మంచిదని వ్యాఖ్య



ఆపరేషన్ కగార్ ప్రభావంతో మావోయిస్టు పార్టీలో సరెండర్ల పర్వం కొనసాగుతోంది. తాజాగా, రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ బలగాలకు తలనొప్పిగా మారిన మహిళా మావోయిస్టు నేత శకుంతల అలియాస్ పుష్ప లొంగిపోయారు. ఒక తుపాకీ, 40 రౌండ్ల తూటాలతో కోల్‌కతా పోలీసుల ముందు ఆమె సరెండర్ అయ్యారు. ఆమెపై ప్రభుత్వం రూ.10 లక్షల రివార్డు ప్రకటించిన సంగతి గమనార్హం. ఈ సందర్భంగా కోల్‌కతా పోలీస్ కమిషనర్ అజయ్ నంద్ మాట్లాడుతూ, శకుంతల 2001లో చిన్న వయసులోనే మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితురాలై

మిగతాది 2లో

## యూఏఈలో భారతీయుడికి రూ.5 కోట్ల జాక్‌పాట్



- అబుదాబిలో నివసిస్తున్న భారతీయుడికి బంపర్ లాటరీ
- షార్జా ఇస్లామిక్ బ్యాంక్ డ్రాలో 2 మిలియన్ దిర్హామ్‌ల గెలుపు
- బ్యాంకులో ఖాతా తెరిచిన రెండు నెలల్లోనే వరించిన అదృష్టం

మిగతాది 2లో

ఓటమి నాలో కసి పెంచింది.. మంగళగిరి అభివృద్ధిపై

## లోకేష్ భావోద్వేగం

జగన్ ఎన్ని జన్మలెత్తినా డీఎస్సీని ఆపలేరని వ్యాఖ్య

- మంగళగిరిని రాష్ట్రంలోనే నెం.1గా తీర్చిదిద్దుతానన్న లోకేష్
- జగన్ బెంగళూరులో కాకుండా ఏపీలో నివసిస్తే వాస్తవాలు తెలుస్తాయని చురక
- కావాలనే వైసీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆరోపణ

2



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన సొంత నియోజకవర్గమైన మంగళగిరిని అన్ని రంగాల్లో నెం. 1గా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గెలిచిన మొదటి రోజు నుంచే అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తున్నామని తెలిపారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**--సిపిఎం డిమాండ్**



ఆదోని రూరల్ పల్లె వెలుగు ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో శివాలయం దగ్గర ఆర్ అండ్ బి రోడ్డు కల్వర్టు బండలు కుంగిపోవడంతో నీళ్లు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతూ ఆ ప్రాంత ప్రజలకు అనేక రోగాలు తెచ్చిపెడుతున్నదని, తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆ కల్వర్టును బాగుచేయాలని మరియు డ్రైనేజీని నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న డిమాండ్ చేశారు. బుధవారం ఆ ప్రాంతాన్ని స్థానిక సిపిఎం నాయకులు హనుమంత్ రెడ్డి, దాసప్ప, కాజా మరియు గ్రామస్తులతో పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది చాలా తీవ్రమైన సమస్య అని స్థానిక పంచాయతీ అధికారులు మరియు ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో సచివాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్‌పై అవగాహన.





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ వారి ఆదేశాల మేరకు బుధవారం ఉద యం జిల్లా పోలీసు కార్యాలయం లోని పరేడ్ మైదానంలో హోంగా ర్డ్స్ పెరేడ్ మరియు దర్బార్ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి 70 మంది హోంగార్డులు హాజరయ్యా రు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ మాట్లాడుతూ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు , వాటి ప్రయోజనాలు , ఆరోగ్య భద్రత కోసం బీమా ప్రాముఖ్యతపై హోంగార్డులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ మరియు ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 3.69 కోట్లతో టిడిపి అతిథి గృహానికి ఎమ్మెల్యే బుడ్డా భూమి పూజ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 17: వెలుగోడు తెలుగు గంగ క్వార్టర్స్ నందు 3.69 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ ఆతిథి గృహానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. నూతన ప్రభుత్వ అతిథి గృహంతో పాటు కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయ భవన నిర్మాణం కొరకు గాను ఎమ్మెల్యే బుడ్డా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా వెలుగోడులో అతిథి గృహము, ఇంజనీరు కార్యాలయం లేకపోవడంతో అధికారులు అవస్థలు పడ్డారు. ఈ విషయంలో చొరవ చూపి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గంగ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ ఇన్చార్జి ఎస్ ఇ శంకర రెడ్డి, డి ఈ లు నవజీవన్ రెడ్డి,వెంకటేశ్వర్లు, ఏ ఇ ఉదయ్ కుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ పోచ వెంకటరెడ్డి,జూనియర్ ఇంజనీర్లు శివ నాయక్ రాజశేఖర్,ఇలియాస్ లతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నేత సుబ్బ లక్ష్మయ్యకు సతీ వియోగం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 17: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కర్నాటి సుబ్బ లక్ష్మయ్య సతీ వియోగానికి గురయ్యారు. ఆయన భార్య సుబ్బసత్యనారాయణమ్మ (70) గత కొద్ది కాలం నుండి హెర్నియా వ్యాధితో బాధపడుతున్నారు. వారం రోజుల క్రితమే నంద్యాలలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్ నిర్వహించిన నాటినుండి బాగానే ఉన్నప్పటికీ రెండు రోజుల క్రితం ఆమె గుండెపోటుకు గురైంది. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు, వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు సైతం సుబ్బ లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి సంతాపం ప్రకటించారు. భార్య చనిపోవడంతో సుబ్బలక్ష్మయ్య కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆప్తులు ఆత్మీయులు కుటుంబ సభ్యులు సుబ్బ లక్ష్మయ్య ను ఓదార్చారు.

# నేర నియంత్రణ , ప్రజల భద్రతే లక్ష్యం.

**- రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం.**

**☛రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్ .**







పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభ ద్రతల పరిరక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్'కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్య క్రమం ద్వారా నేరాల నియం త్రణకు అనుమానాస్పద వాహనాలను తనిఖీ లు చేపడుతున్నా కర్నూలు, ఎమ్మిగ నూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ లలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. కర్నూలు నగరంలో సీఐ తబ్రేజ్ ఆధ్వ ర్యంలో బ్లూ కోల్ట్స్ బృందాలు, క్యూఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు.డ్రంక్ ఉ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమంనిర్వ హిస్తున్నా రు.ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా అనుమానా స్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 కు గాని లేదా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ధ్యానం ఆందోళన అదుపుకు దివ్యౌషధం

పల్లె వెలుగు:ఆధునిక మానవ జీవితం శాస్త్ర సాంకేతికంగా ఎంతముందుకువెళుతున్నప్పటికీ అంతకంటే ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురౌతుంది. ఉరుకుల పరుగుల జీవితం పోటీ ప్రపంచం ఉద్యోగ వ్యాపారాల్లో సవాళ్లు మనిషిని నిరంతరం ఆందోళన ఒత్తిడి వైపు నెట్టుతున్నాయి. మానసిక రుగ్మతల నుండి ఉపశమనం పొందేందుకు ధ్యానం గొప్ప ఆయుధం.మానసిక ఆరోగ్యస్థితినిమెరుగువరుచుకోవడానికి వైద్యసౌకర్యాలుఅందుబాటులోఉన్నప్పటికీఅన్నింటికంటేసహజమైన సురక్షితమైన రూపాయి ఖర్చు లేని



ఏకైక మార్గం ధ్యానం.ధ్యానం శారీరక మానసికలిఆరోగ్యానికి దివ్యౌషధంలిప్రాచీన కాలము నుండి భారతదేశంలో ఋషులు మునులు ఆచరించిన జీవన విధానమే ధ్యానం. యోగ ధ్యానం నేడు ప్రపంచ వ్యాప్తంగా మానసిక శారీరకఆరోగ్యానికి ఒక దివ్యఔషదంగా శాస్త్రీయంగానిరూపించబడింది.ధ్యానం మొదట్లో కష్టం అనిపించిన తర్వాత ధ్యాన సాధన ధ్యానం సామర్థ్యాన్నిపెంచుతుంది .ధ్యానం చేయడంవల్లగతాన్నిమర్చిపోయివర్ధమానజీవితంలో ముందుకుసాగడానికి కావలసిన సామర్థ్యాన్ని సమకూర్తుంది.లిసాకులు వద్దు ధ్యానం ముద్దులినాకు ధ్యానం చేయడానికి సమయం లేదు. చేయాలని ఉంది వీలు కావడం లేదు ధ్యానం నేను చేయలేను అని చాలా మంది సాకులు చెబుతారు. ఇక్కడ చెల్లని రూపాయికి గీతలు ఎక్కువ చాతగానివానికి మాటలు ఎక్కువ అనే సామెత గుర్తుకొస్తుంది. నాకు శ్వాస తీసుకోవడానికి సమయం లేదని ఎవరు చెప్పరు. శ్వాస తీసుకోకపోతేమనిషి జీవించలేడు .సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ధ్యానం ప్రాణాయామం ముఖ్యమైనవిఈ మూడు మానవుణ్ణి అన్ని రకాల వ్యాధుల నుండి దూరంగా ఉంచుతాయి. లిఆందోళనలు ధ్యానంలిఆందోళన కలిగినప్పుడు మెదడులో ఆలోచనల వేగం విపరీతంగా పెరుగుతుంది. భవిష్యత్తు గురించి భయం గతం గురించిన నిరాశమనిషినిచుట్టుముడుతాయి.ఈ స్థితిలో మెదడులో ఫైట్ అర్ ఫ్లైట్ వ్యవస్థయాక్టివేట్అవుతుంది. దీనిని ధ్యానం ద్వారా అదుపు చేయవచ్చును.లికార్టిసోల్ హార్మోన్ నియంత్రణలిఒత్తిడి సమయంలో శరీరంలో కార్టిసోల్ హార్మోన్ రిలీజ్ అవుతుంది. ధ్యానంచేయడం వల్లఈ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఆల్ఫా తరంగాల ఉత్పత్తిలిధ్యానంలో ఉన్నపుడు మెదడులో ఆల్ఫా తరంగాలు ఉత్తేజితమై మనసుకు ప్రశాంతత స్థిరత్వాన్ని చేకూరుస్తాయి.లిధ్యానం ప్రస్తుత క్షణం పై దృష్టిలిప్రస్తుతక్షణంపైదృష్టి పెడుతుంది. ధ్యానం మనల్ని గతం నుండి భవిష్యతు నుండి తప్పించి ప్రస్తుత క్షణం మీద దృష్టిపెట్టేలా చేస్తుంది. ధ్యానం వల్ల అనవసరపు భయాలు ఊహలు అనుమానాలు తొలిగిపోతాయి.లిధ్యానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలులిధ్యానం కేవలం మానసిక ప్రక్రియ మాత్రమే కాదు .శారీరక వ్యవస్థ మొత్తాన్ని సమతుల్యతలోకి తెస్తుంది.లిరక్తపోటు నియంత్రణలిధ్యానం వల్ల నరాల వ్యవస్థ బలపడి రక్తనాళాలు రిలాక్స్ కావడం వల్ల రక్త ప్రసరణను సాఫీగా మార్చుతుంది .అధిక రక్తపోటును తగ్గిస్తుంది.లిగుండె ఆరోగ్యం మెరుగు ధ్యానం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి గుండెపై అదనపు బారం తగ్గుతుంది. ధ్యానం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.లిరోగనిరోధక శక్తిపెరుగుతుందిలినిరంతర ధ్యానం చేసే వారిలో వ్యాధినిరోధక శక్తి కణాలు చురుకుగా పనిచేస్తాయి. ధ్యానంవల్ల శరీరాన్ని ఇన్ఫెక్షన్స్ వైరస్ ల బారి నుండి రక్షిస్తుంది.లిదీర్ఘకాలిక నొప్పుల నుంచి ఉపశమనంలిధ్యానం వల్ల కీళ్ల నొప్పులు మైగ్రేన్ తలనొప్పి వెన్ను నొప్పి లాంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ధ్యానం సహజ నివారిణిగా పనిచేస్తుంది. నొప్పిని భరించే మానసిక స్థితిని ఇస్తుంది. లితీవ్రమైన నిరాశ నివారణలినిరంతరం ధ్యానం చేయడం వల్ల ప్రతికూల ఆలోచనలతో బాధపడే వారిలో ధ్యానం సానుకూల దృక్పథాన్ని నింపుతుంది. డిప్రెషన్ తగ్గుతుంది. మానసికకుంగుపాటుతగ్గుతుంది.ఏకాగ్రత్త పెరుగుతుంది.లిఏకాగ్రత జ్ఞాపక శక్తి పెరుగుతుందిలిఉద్యోగులకు విద్యార్థులకుధ్యానంఉపయోగపడుతుంది.ఏకాగ్రత జ్ఞాపక శక్తి పెరిగి తార్కికత పరిశోధన పరిశీలన సామర్థ్యాన్ని పెంచుతుంది. నిద్ర లేమి వారికి ధ్యానం ఒక వరం. ధ్యానం ఆలోచన రహిత స్థితికి తీసుకు వెళ్ళి హాయిగా ప్రశాంతంగా నిద్రపట్టేట్లు చేస్తుంది.భావోద్వేగాల నియంత్రణలిచిన్న విషయాలకే కోపానికిరావడం చిరాకు పడడం ఏడవడం లాంటి భావోద్వేగాలను అదుపుచేస్తుంది.ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మనిషిలో స్థితప్రజ్ఞతతో వ్యవహరించే శక్తి పెరుగుతుంది.లివ్యసనాల నుండి విముక్తిలిధ్యానం వల్ల ఆత్మవిశ్వాసం స్వయం నియంత్రణ శక్తి పెరుగుతుంది. ధూమపానం మద్యపానం డ్రగ్స్అబ్యూస్ మితిమీరిన డిజిటల్ ఎడిక్ట్ లాంటి చెడు అలవాట్ల నుండి బయటపడడానికి ధ్యానం మానసిక బలాన్ని ఇస్తుంది.లిధ్యానం శాంతి ధ్యానం శాంతి కరుణ ఐక్యత పరోపకారం సహకారం సహనం పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం..ధ్యానం గొప్ప ఆయుధం సమాజంలో సామరస్యం సమరసత సంఘీభావం సమతా మమత మానవీయ విలువలపై చైతన్యం కలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానం గొప్ప ఆయుధం.గుణాత్మక మార్పులులిధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది.ధ్యానం వల్ల సమయ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి మనసుకు తక్షణమే శక్తిని అందిస్తుంది. ధ్యానం మనిషిని ఆరోగ్యంగా ఉంచుతుంది. పెరుగుతున్న ఒత్తిడి ఆందోళన క్షీణిస్తున్న సంబంధాలు విశ్వాసం నమ్మకం సమాజంలో పెంచుతుంది.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం సలహాదారులుఅత్తాపూర్ యోగ సెంటర్ హైదరాబాద్.

# చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ ని త్వరితగతిన కనిపెట్టండి

**మహిళలను చిన్నారులను కాపాడడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి**




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 17 మహిళలపై చిన్నారులపై జరుగుతున్న మిస్సింగ్ కేసులను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నంది విజయలక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ జ్ఞానేశ్వరి అనే చిన్నారి మిస్ అయ్యి దాదాపుగా పది రోజులు అవుతున్న ఇప్పటికి ఆచూకీ తెలియక పోవడం చాలా బాధాకరం అని ఆమె అన్నారు. రాష్ట్రంలో మహిళా హోం మంత్రి ఉన్నప్పటికీ మహిళల మిస్సింగ్ కేసుల్లో కానీ మహిళల కు సంబందించిన కేసుల్లో గాని ఎటువంటి సత్వర న్యాయం లభించడం లేదని ఆమె అన్నారు. గత సంవత్సరంలో కర్నూలు జిల్లాలో కూడా భారతీ అనే అమ్మాయి మిస్సింగ్ కేసు ఈరోజుకి చేదించలేకపోయారు. అలాగే 10 రోజుల క్రితం తప్పిపోయినటువంటి చిన్నారి బాలికను కూడా ఈరోజుకి గుర్తించకపోవడం బాధాకరమని ఆమె అన్నారు కనీసం బాధితులకు భరోసా ఇచ్చి వారిని పరామర్శించిన దాఖలాలు కూడా కనిపించడం లేదని రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్నటువంటి హింసను అరికట్టడం పోగొట్టి రాజకీయ నాయకులు వ్యక్తిగత విమర్శలతో కాలయాపన చేయడం సిగ్గుపడాల్సిన విషయం అని ఆమె అన్నారు. ఇప్పటికైనా మహిళలపై చిన్నారులపై జరుగుతున్న దాడులు మిస్సింగ్ కేసులను పరిష్కరించడంలో నిర్లక్ష్యాన్ని వీడి ప్రజలకు న్యాయం చేసే విధంగా బాధితులకు అండగా ప్రభుత్వాలు నిలిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.

# కర్షకుడికి ఖరీఫ్ కష్టకాలం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 17: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ రైతుల పాలిట కష్ట కాలంగా మారబోతోందా? అవును నిజమే.. అన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. దేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందని పరిశీలకులు శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితలంలో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల ఏర్పడే ఒక వాతావరణం దృగ్వి షయం. సముద్రంలో వాణిజ్య పవనాలు బలహీన పడటం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం లో తీవ్ర మార్పులకు కారణం అవుతూ ఉంది. ఇలాంటి కారణాలు ఏవి తెలియక రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తూ ఉండటం, అన్నదాతల అమాయకత్వానికి అద్దం పడుతూ ఉంది. అదీకాక గత ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఎరువుల కొరత కారణంగా పడిన ఇబ్బందులను, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఇప్పటినుండి అధికంగా ఎరువులను కొనుగోలు చేసుకుని ఇళ్లలో నిలువ ఉంచుకుంటున్నారు. ప్రతి ఏటా జూన్ 15 నుండి ఖరీఫ్ సీజన్ ఆరంభం అవ్వడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంది. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో విపరీతంగా వర్షాలు కురియడంతో, శ్రీశైలం ప్రాజెక్టులో సమృద్ధిగా నీరు చేరడం వల్ల, సీజన్ కు 15 రోజుల ముందు రైతులు వరి నాట్లను వేసుకున్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది జూన్లో సాధారణ వర్షపాతం 93.9 మిల్లీమీటర్లు కాగా ఇప్పటివరకు 21. 6 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు అయింది. జూలైలో 105, ఆగస్టులో 129 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. ఎలినో ప్రభావం కారణంగా ఈ రెండు నెలలలో వర్షాలు కురిసే పరిస్థితులు లేవని వ్యవసాయ శాఖ పేర్కొంటూ ఉంది. బండి ఆత్మకూరు మండలంలో చెరువుల క్రింద 608 హెక్టార్లలోను, తెలుగు గంగ ప్రాజెక్టు , కర్నూలు కడప కాల్వ కలిపి 11,828 హెక్టార్లలలోను, బోర్ల కింద 969 లోను, మొత్తం కలిపి దాదాపు 18 హెక్టార్లలో రైతులు వరిని సాగు చేస్తూ ఉన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా రైతులు బోర్ల కింద డ్రై షోయింగ్ విధానం ద్వారా వరిని సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. అపర పంటలు, కొర్ర,సజ్జ, రాగులు లాంటి పంటలు వేసుకుంటే రైతులకు ఆదా అవుతుందని, ఖర్చు కూడా బాగా





తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ బుధవారం పేర్కొన్నారు. ఈ పంటలకు భూమిలో అదును ఉంటే సరిపోతుందని, ప్రస్తుతం మార్కెట్లో కొర్ర, సజ్జ, రాగులు లాంటి పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, అదిగాక 60 రోజులకే పంట చేతికి వస్తుంది కాబట్టి, రైతులు ఆ దిశగా ప్రయత్నాలు చేసి అపరాల పంటల సాగుకు పూనుకుంటే రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయాధికారి పవన్ కుమార్ తెలిపారు.

# గ్రామీణ యువత స్వయం ఉపాధికి కొత్త దిశగా

# ఆర్ఎస్ఈఎస్టీఐ కేంద్రం ప్రారంభం.

- నైపుణ్యాభివృద్ధితో స్వావలంబన లక్ష్యం - ఆర్ఎస్ఈఎస్టీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.
- యువత, మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆర్ఎస్ఈఎస్టీఐ కీలక వేదిక.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గ్రామీణ నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు =ాజు× కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఈఎస్టీఐ (=ాజు× – =బతీుశ్రీ ావశ్రీట జుఎజూశ్రీశీఎవత్ ఎతీుఅఅఅస్త్ర ×అరఈబ్వ) శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూల్ రీజినల్ హెడ్ డి. అనిల్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని శిక్షణా సదుపాయాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ – =ాజు×లో గ్రామీణ నిరుద్యోగ యువత శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి" అని పిలుపునిచ్చారు. "ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల సహకారంతో గ్రామీణ నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా =ాజు× కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ద్వారా యువతను స్వయం ఉపాధి వైపు మళ్లించి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకుల ఆర్థిక సహకారం మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సమన్వయం చేస్తూ గ్రామీణ నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలను చూపడంలో ఆర్ఎస్ఈఎస్టీఐ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని అన్నారు. శిక్షణ పొందిన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని సూచించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా. బైరెడ్డి శబరి మాట్లాడుతూ, "=ాజు× ద్వారా గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, బ్యాంకు రుణ సహాయంతో స్వయం ఉపాధి కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ =ాజు× సంస్థ ద్వారా మరింత మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని అన్నారు. గ్రామీణ యువతకు ఉచితంగా వృత్తి, నైపుణ్య శిక్షణ అందించి, అనంతరం బ్యాంకుల రుణ సహాయంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఆర్ఎస్ఈఎస్టీఐ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాలో మరింత మంది యువత, మహిళలు ఆర్థికంగా బలోపేతమై తమ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, "సమాజంలోని బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం యూనియన్ బ్యాంక్ కట్టుబడి ఉందన్నారు. నంద్యాల =ాజు× ద్వారా రైతులు, మహిళలు, ాఎ+ సభ్యులకు నైపుణ్య శిక్షణ అందించి వారిని ఆర్థికంగా స్వావలంబన చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో =ాజు× డైరెక్టర్, బి అరుణకుమారి, శిక్షకులు, సిబ్బంది, శిక్షణార్థులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తుది మెరుగులు దిద్దిన తరువాతే బిల్లుల చెల్లింపు

**● అభివృద్ధి పనుల్లో చివరి దశ పనులు పూర్తి చేయాల్సిందే ● కర్నూలు నగర స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి ● అపరిశుభ్రంగా ఉంచుకున్న ఇద్దరు షాపుదారులకు జరిమానాలు ● కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో రహదారులు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన తుది దశ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేసి, నాణ్యత ప్రమాణాలను పాటించిన తరువాతే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా తుది మెరుగులు దిద్దడంతో పాటు, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. బుధవారం ఆయన టైపిస్ట్ కాలనీ, చంద్రశేఖర్ నగర్ ప్రాంతాల్లో ఇటీవల నిర్మించిన సీసీ రహదారులను పరిశీలించారు. అలాగే జొహరపురం--వెంకాయపల్లి బీటీ రహదారిలో చేపడుతున్న ప్యాచ్‌వర్క్ పనులను సందర్శించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో ప్రధాన నిర్మాణ దశ పూర్తయిన వెంటనే బిల్లుల ప్రక్రియ చేపట్టడం సరికాదన్నారు. సిమెంట్ రోడ్డులో మధ్యలోని జాయింట్లలో బిటుమినస్ జాయింట్ ఫిల్లర్ సీలెంట్ వేయడం, రోడ్డు--డ్రైనేజీ మధ్యనున్న బెర్మ్ భాగంలో గ్రావెల్ వేయడం వంటి తుది దశ పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తయిన తరువాతే బిల్లుల ఫైళ్లను తన వద్దకు తీసుకురావాలని సూచించారు. అంతకుముందు జొహరపురం--వెంకాయపల్లి రహదారిలో, జొహరపురం డంప్‌యార్డ్‌లో బయో మైనింగ్ ద్వారా వెలువడిన జీర్ణమైన మట్టి, ఇన్నర్ట్ వ్యర్థాలతో చేపట్టిన రహదారి విస్తరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ విభాగ అధికారులను అభినందించారు.
అనంతరం బళ్లారి చౌరస్తా, చెన్నమ్మ సర్కిల్, ముజఫర్‌నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చెన్నమ్మ సర్కిల్, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో ఇద్దరు దుకాణదారులు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకుండా రహదారులపై చెత్తాచెదారంతో వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగర స్వచ్ఛతకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, కుర్మయ్య, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీకరించిన మంత్రి

## ఎన్ఎండి ఫరూక్.. అధికారులకు తక్షణ ఆదేశాలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర






మంత్రి ఎన్ఎండి ఫరూక్ నిర్వహించిన 'ప్రజా దర్బార్'కు విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు . ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి ఫరూక్ హెచ్చరించారు.

# జలదుర్గంలో 'రీ సర్వే' గ్రామసభ



పల్లె వెలుగు –ప్యాపిలి ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో బుధవారం ఉదయం 11:00 గంటలకు భూముల "రీ సర్వే"పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీ కిషోర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ సర్వే ఉపయోగపడుతుందని, రైతులు, భూ యజమానులు సర్వేయర్లకు సహకరించి తమ భూములకు సంబంధించిన సరైన సరిహద్దులను నిర్ణయించుకోవాలని ఆయన కోరారు. ఈ గ్రామసభలో ప్రముఖ గ్రామ నాయకులు ఆర్ ఈ నాగరాజు అన్న, తిరుపాల్ నాయుడు, కె సి మద్దిలేటి, రమణ గౌడ్ పాల్గొని, సర్వే సజావుగా సాగేందుకు గ్రామస్తులందరూ సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, రమణ గౌడ్ పాల్గొన్నారు

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉంటూనే బి ఎల్ ఏ లుగా విధులు: తహశీల్దార్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

పల్లె వెలుగు –ప్యాపిలి ప్యాపిలి మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో




ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తూ, ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతున్న కొందరు వ్యక్తులు అదేవిధంగా స్టోర్ డీలర్లు నిబంధనలకు విరుద్ధంగా ఒక రాజకీయ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమితులయ్యారని ప్యాపిలి మండల వైఎస్సార్‌సీపీ బూత్ లెవెల్ ఇన్‌చార్జ్ మెట్టు విగ్నేశ్వర రెడ్డి, మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, బోరెడ్డి రాము పేర్కొన్నారు. బుధవారం పార్టీ నాయకులు కలిసి స్థానిక ఆర్ ఐ కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం మొదలైన నేపథ్యంలో, అధికారులు గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ఈ అక్రమం వెలుగుచూసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ వేతనం తీసుకునే ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇలా ఒక పార్టీకి అనుకూలంగా బి ఎల్ ఏ లుగా వ్యవహరించడం చట్టవిరుద్ధమని వినతిపత్రంలో స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి రెండు పదవుల్లో కొనసాగుతున్న వారిని వెంటనే ఆయా బాధ్యతల నుండి తొలగించి, తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వివాదంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు రామలింగారెడ్డి, పి.రాజేష్, మెట్టుపల్లి హరికృష్ణ ఏనుగుమర్రి రాంభూపాల్ నల్లమేకల పల్లె నాగేశ్వరరావు చంద్రపల్లె వై. సందీప్ కుమార్ వెంగళాంపల్లి జి. రమేష్ ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తున్న సదరు వ్యక్తులపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి,రాచర్ల నబి రసూల్, మాధవరం నవీన్, బాయ్ పల్లె వెంకటేష్, వెంకటరామిరెడ్డి, రమణ, నాగరాజు, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

# మత్స్యకారులకు త్వరితగతిన నష్టపరిహారం అందజేయాలి - కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం,పల్లె వెలుగు :- బుధవారం జూన్ 17 :- తాళ్ళరేవు మండలం మల్లవరం వద్ద ఓఎన్‌జీసీ గ్యాస్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నష్టపోయిన గూగుల్‌లంక, భైరవపాలెం మత్స్యకారులకు త్వరితగతిన నష్టపరిహారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లీకేజీ జరిగిన 10 కిలోమీటర్ల పరిధిలోని మత్స్యకారుల జీవనభృతికి ఓఎన్‌జీసీ ద్వారా పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఆగస్టు 22న జరిగిన ఈ ఘటనపై నష్ట అంచనాలను వెంటనే రూపొందించాలని మత్స్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించారు. ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, ఓఎన్‌జీసీ నిర్లక్ష్యం వల్ల మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లిందని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లీకేజీ ప్రభావం ఉన్న గ్రామాల్లో పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాలని మత్స్యకార సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఏ. సరళాదేవి, మత్స్యశాఖ అధికారి కరుణాకర్, సీపీఓ ఎం. మురళీకృష్ణ, పరిశోధన సంస్థ ప్రిన్సిపాల్ ఎస్. అంజలి, ఓఎన్‌జీసీ ప్రతినిధులు కె. సునీల్ కుమార్, పి. రాజేష్, జి. భాస్కరరావు, ఎస్.ఆర్.ఎన్. రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ ఐ. సూర్య కళ పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



అమలాపురం,పల్లె వెలుగు :-బుధవారం జూన్ 17 :- జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ మరియు ఇంటింటి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎన్నికల సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బిఎల్‌ఓ) తమకు కేటాయించిన పరిధిలో వంద శాతం ఇంటింటి సర్వేను పూర్తి చేయాలని, ఏ ఒక్క అర్హుడైన ఓటరు వివరాలు నమోదు కాకుండా ఉండకూడదని సూచించారు. సర్వే సమయంలో మరణించిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగించాలని, కొత్తగా పెళ్లి చేసుకున్న వారి వివరాలు, ఇళ్లు మారిన వారి ఓట్ల బదిలీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 1 నాటికి 18 ఏళ్లు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు, జాబితాలో తప్పుగా ఉన్న ఫోటోలు, వివరాలను సరిదిద్దాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, సెక్షన్ సూపరింటెండెంట్ నాగలక్ష్మమ్మ, వివిధ నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు మరియు ఎన్నికల విభాగ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా ప్రజా రవాణా అధికారిగా జి. సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

అమలాపురం,పల్లె వెలుగు :-) బుధవారం జూన్ 17 :- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ



జిల్లా ప్రజా రవాణా అధికారిగా జి. సత్యనారాయణ బుధవారం తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలో ఈ నియామకం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, ప్రజలకు నాణ్యమైన సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టడానికి ముందు జి. సత్యనారాయణ విజయనగరం జిల్లాలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (ఆపరేషన్స్ అండ్ కమర్షియల్)గా విధులు నిర్వహించారు. రవాణా రంగంలో ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుభవం, సంస్థ అభివృద్ధికి మరియు ఆదాయ వృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. కోనసీమ జిల్లాలో ప్రజా రవాణా సేవలను సమర్ధవంతంగా అందించేందుకు ఆయన నాయకత్వం కీలకం కానుందని సంస్థ సిబ్బంది పేర్కొన్నారు

# ఆక్వా రైతుల సమస్యలపై ప్రభుత్వం మౌనం వీడాలి - చింతా అనురాధ

అమలాపురం,పల్లె వెలుగు :- బుధవారం జూన్ 17 :- రాష్ట్రవ్యాప్తంగా ఆక్వా రైతులు



ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై మాజీ ఎంపీ చింతా అనురాధ ఆందోళన వ్యక్తం చేశారు. ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. రొయ్యల మార్కెట్ ధరలు పడిపోవడం, ఉత్పత్తి వ్యయాలు పెరగడం, అప్పుల భారం రైతులను కుంగదీస్తుందని తెలిపారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆక్వా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి, విద్యుత్ సబ్సిడీల ద్వారా రైతులకు అండగా నిలిచారని ఆమె గుర్తుచేశారు. ప్రస్తుతం ఫీడ్ ధరల పెంపును అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చింతా అనురాధ విమర్శించారు. గోదావరి జిల్లాల్లోని ఆక్వా రైతులు, కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు ప్రతినిధులు, కంపెనీలు, అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి పెంచిన ధరలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. ఇటీవల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆక్వా రైతుల సమస్యలను తెలుసుకున్నారని, సమస్య పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమని హెచ్చరించారని తెలిపారు. రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు

# బీసీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సవితమ్మ ఆశయం ఎక్కడ

- మీ వైసీపీ నాయకుడు దృష్టిలో పడడానికి ప్రజలను మభ్య పెట్టే ఉష శ్రీ చరణ్ నువ్వెక్కడ.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.



ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుబలను మొట్ట మొదటిసారిగా గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ ఆ రోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు పెనుగొండలో కురుబ రామచంద్ర రెడ్డి సోదర భావంతో ఎమ్మెల్యే టికెట్ కేటాయించినారు అంతేకాదు అతని బుద్ధి బలం చూసి మంత్రివర్గంలో 14 మంత్రి శాఖల పదవులను అప్పగించారు అదే బాటలో సవితమ్మ అక్కతండ్రికి తగ్గ కూతురు అని నీరుపించుకున్నారు, వైసీపీ నాయకులు అన్న క్యాంటీన్ తీసేసి పేద ప్రజల కడుపు కొట్టినారు, కవితమ్మక్క దాదాపు 1300 రోజులు అన్న క్యాంటీన్లను నిర్వహిస్తూ పేదల కడుపు నింపినారు, కురుబ కులం అని 2019లో ఎమ్మెల్యేగా గెలిచి రెండున్నర సంవత్సరం మంత్రిగా పనిచేసిన నువ్వు కురుబ సోదరులకు ఏ న్యాయం చేసినావు, కురుబల కార్యక్రమాలకు ఎన్నిసార్లు హాజరు అయినవు, ఈరోజు సమాజమే దేవాలయం అని పార్టీ సందేశాలను నమ్ముకుని ప్రజలకు సేవ చేయడంలో ముందున్న నాయకురాలు మన కురుబ ఆణిముత్యం సవితమ్మ బీసీ మంత్రిగా ఉండి బీసీలకు ఎక్కడ అన్యాయం జరగకుండా గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యతలు మోసుకున్నారు, సవితమ్మ రాయలసీమలో మాత్రం కాకుండా కోస్తా ఆంధ్రాలో కూడా ఎస్ ఆర్ ఆర్ ట్రస్టు ద్వారా కురుబ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఘనత సవితమ్మ దక్కుతుంది, మీ వైసీపీ నాయకుడి కంటికి పడడానికి ఏదో ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకొని టిడిపి నాయకులను తిడితే మీ నాయకుడు మమ్మల్ని గుర్తిస్తాడని అనుకుంటున్నారు మీరు, సంస్కార ఈనంగా మాట్లాడడం సమాజానికే సమంజసం కాదు, భూమి మీద మనుషులు శాశ్వతం కాదు వ్యక్తిత్వం శాశ్వతం, ఇంకొకసారి ఒకరి గురించి మాట్లాడాలంటే సంస్కారంతో మాట్లాడాలని గాటుగా హెచ్చరించారు.

# పడకండ్ల అభివృద్ధికి శ్రీకారం

## రూ.75 లక్షలతో సీసీరోడ్డు, డ్రైనేజ్ పనులకుభూమిపూజ

**నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి**

**-ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 17, పల్లె వెలుగు







ఆళ్లగడ్డ పట్టణంలోని పడకండ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శ్రీకారం చుట్టారు. బుధవారం గ్రామంలోని కాసిరెడ్డి నాయన టెంపుల్ నుండి సిఎస్ఐ చర్చి వరకు రూ.75 లక్షల వ్యయంతో 900 మీటర్ల సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఆమె భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ పడకండ్ల గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ పనులు చేపటామన్నారు. మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య వసతులు కల్పించడం ద్వారా గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ మున్సిపల్ ఏఈలు సద్దాం శివకుమార్ రెడ్డి ,శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, పడకండ్ల టీడీపీ నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష, నరసింహులు , నాగాంజనేయులు ,పాంపల్లె మద్దిలేటి, సచివాలయ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఓట్లే గల్లంతయితే సామాన్యులకు దిక్కేది?

ఖాజీపేటపల్లె వెలుగు :- జూన్ 17 కడప




నియోజకవర్గం నుండి రెండుసార్లు శాసనసభ్యులుగా ఉండి, డిప్యూటీ సీఎంగా పని చేసి, దాదాపు 35 ఏళ్లకు పైబడి కడప నగరంలో ఓటర్ గా ఉన్న అంజాద్ భాష, మైదుకూరు నియోజకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభ్యులుగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా పనిచేసి, తమ స్వగ్రామం నక్కల దిన్నెలో 60 సంవత్సరాలకు పైబడి ఓటరుగా ఉన్న శెట్టిపల్లి రఘురామిరెడ్డి ల ఓట్లే తొలగిస్తే... గల్లంతయితే వైఎస్ఆర్సిపి సామాన్య ఓటర్లకు దిక్కెక్కడని? వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి , కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి నిశితంగా విమర్శించారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో బుధవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ బి ఎల్ ఓ ల వద్ద ఉండాల్సిన కలర్ జిరాక్స్ ఓటర్ల జాబితా టిడిపి, కూటమి కి చెందిన బి ఎల్ ఎ వద్ద ఎలా ఉందని? ఆయన సూటిగా ప్రశ్నించారు. ఓటర్ల వ్యక్తిగత వివరాలను టిడిపి యాప్ లో నమోదు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. ఎస్ ఐ ఆర్ (సర్) ప్రక్రియలో భాగంగా టిడిపి, కూటమి పార్టీలకు చెందిన బి ఎల్ ఏ లు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, ఆ సమాచారాన్ని 'మై టిడిపి పాస్పోర్ట్'యాప్ లో నమోదు చేస్తూ ఫారం - 7ను అధికారులకు సమర్పించి వైఎస్ఆర్సిపి అతి ముఖ్య నేతలను, మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన వివరించారు. ప్రతి బిఎల్ఎ తమ పరిధిలో కనీసం 50 నుండి 100 ఓట్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం పకడ్బందీగా వ్యూహం పన్నుతోందని ఆయన పేర్కొన్నారు. టిడిపి, కూటమి బిఎల్ఎ ల అక్రమాలను అడ్డుకోవాల్సిన బిఎల్ఓ లు వారికి పూర్తిగా సహకరించడంతోనే వైయస్ఆర్సీపీ ఓట్లను ఎదేచ్ఛగా తొలగిస్తున్నారన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను 2002 ఓటర్ల జాబితా ఆధారంగా నిర్వహిస్తున్నప్పుడు ఆ ఓటర్ల జాబితాను ఆన్లైన్ లో ఉంచకపోవడం ఎన్నికల కమిషన్ కూటమినేతలకు సహకరించడమేనని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బిఎల్ఓ లు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అలాకాకుండా టిడిపి, కూటమినేతలకు సహకరిస్తే బీఎల్ఓ లపై కోర్టుల ద్వారా చర్యలు తప్పవని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. కూటమినేతలు తమ రెండేళ్ల పాలనకు సంబంధించి విజయోత్సవం ర్యాలీలో కూటమి ప్రభుత్వ విజయాలను ప్రచారం చేసుకోకుండా వైయస్ జగన్ పై అసందర్భ ప్రేలాపనలు చేయడం వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని రెడ్యం ఎద్దేవా చేశారు.

# విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఉచిత విద్య ఇవ్వని స్కూల్స్ పై చర్యలు తీసుకువాలి.




జిల్లా లోని కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ విద్య హక్కు చట్టం ప్రకారం 25% ఉచితంగా సీట్లు ఇవ్వకుండా వున్నా వాటి పై చర్యలు తీసుకోవాలని ×దీూఖ రాష్ట్ర అధ్యక్షులు జగన్ రాథోడ్ అన్నారు. బుధవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జి మంత్రి సవిత గారిని కలిసి ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్స్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా జగన్ మాట్లాడుతు విద్యా హక్కు చట్టం అమలులో ప్రధానగా డిఇఓ షంసుద్దీన్ నిర్లక్ష్యం ఉందన్నారు. ఈ చట్టం అమలు పై ఇ ఒక్క స్కూల్ కూడా తనిఖీ చేయలేదని అన్నారు. ఇవే కాకుండా కడప జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్స్ ఈ విద్యా సంవత్సరం విపరీతంగా ఫీజులు పెంచారన్నారు. వాటి కట్టడి చేయాలని, ఇప్పటికే ఒక్కో విద్యార్థి దగ్గర లక్ష రూపాయల వసూలుకు స్కూల్ యాజమాన్యం లి సిద్ధమాయ్యన్నారు. అధిక స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ రవాణా ఛార్జ్ లంటూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచులోంటున్నారానర్.. ఇంత జరుగుతున్న ప్రధాన భాద్యుడుగా వున్నా డిఇఓ షంసుద్దీన్ మాత్రం ఏ ఒక్క స్కూల్ తనిఖీ చేయలేదని, ఆయన పైన విచారన చేసి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా విద్యా హక్కు చట్టం పాటించని స్కూల్స్ పైన చర్యలకు తీసుకువాలని కోరారు.

# జూన్ 21 యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం : జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



**యోగాభ్యాసంతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత సాధ్యం.**

**☛జిల్లాలో 3.50 లక్షల మంది నమోదు**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమం ద్వారా ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాది పడుతోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం ఉదయం నంద్యాల ఇండోర్ స్టేడియం ఆవరణలో యోగాంధ్ర అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శ్రీ సూరజ్ ధనుంజయ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం యోగా నిపుణుల సూచనల మేరకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగాభ్యాసం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందడంతో పాటు ఒత్తిడి తగ్గుతుందని వివరించారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడులు, జీవనశైలి సంబంధిత అనారోగ్య సమస్యలకు యోగం సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తోందన్నారు. శరీరం, మనసు, ఆత్మల సమన్వయమే యోగమని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం వల్ల







వ్యక్తిగత జీవితం, వృత్తిపరమైన జీవితం మధ్య సమతుల్యత సాధించవచ్చని తెలిపారు.

*రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరించి ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇప్పటివరకు జిల్లాలో 3.50 లక్షల మంది 'యోగాంధ్ర' యాప్, పోర్టల్ ద్వారా స్వచ్ఛందంగా నమోదు చేసుకోవడం హర్షణీయమని అన్నారు. జూన్ 21న జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డు, మండల కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, జిల్లా కేంద్రంలో భారీ స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల లక్ష్యమని పేర్కొంటూ, ఆసక్తి కలిగిన ప్రజలందరూ తమ పేర్లు నమోదు చేసుకుని యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.*

జిల్లాలోని అన్ని యోగా సంస్థలు యోగాంధ్ర కార్యక్రమంలో చురుకుగా భాగస్వామ్యం కావడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. కార్యక్రమ విజయవంతానికి సహకరిస్తున్న యోగా గురువులు, యోగా అసోసియేషన్లు, ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, క్రీడాశాఖ అధికారులు, నోడల్ అధికారి డాక్టర్ యశోధరతో పాటు సంబంధిత శాఖలందరికీ కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు, విద్యార్థులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా యోగాభ్యాసం చేశారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి

**● ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 17 పల్లె వెలుగు రెండేళ్ల అభివృద్ధి - సంక్షేమ పాలనపై నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రత్యేక సభ నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత కల్పించిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల పురోగతి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం వంటి అంశాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతి శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహించడం గ్రామాల స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం పెన్షన్లు పంపిణీలో ప్రజల ఇళ్లకు వెళ్లడం వంటికి చర్యల ద్వారా పారదర్శక పాలన అందిస్తున్నామని ప్రజల సంక్షేమమే రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి కోసం



కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు.

## కల్లూరులో ముమ్మరంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ

**ఇంటింటికీ తిరిగి వెరిఫికేషన్ చేసిన బీఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కేంద్ర ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ - ూ×=) కార్యక్రమం బుధవారం కల్లూరు అర్బన్ పరిధిలో ముమ్మరంగా సాగింది. కల్లూరు అర్బన్-2 పరిధిలోని 47వ సచివాలయ పరిధిలో గల 194వ పోలింగ్ బూత్‌లో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక బూత్ లెవెల్ అధికారులు (దీూా), సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి (బీజేపీ, టీడీపీ, జనసేన) నాయకులు, వైస్సార్సీపీ నాయకులు సంయుక్తంగా పాల్గొన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ (దీూా-2) గా పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్-2 బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉలిందా కొండ రవి నేతృత్వంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటికీ తిరిగారు. ఓటర్ల వివరాల నమోదు, తప్పుల సవరణ, అర్హులైన కొత్త ఓటర్ల చేరిక తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉలిందా కొండ రవి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. బూత్ స్థాయిలో ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని పార్టీల నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది, బీఎల్ఓలు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాలు కాదు ఉద్యోగాలుకల్పించండి

**☛ఏ ఐ వై యఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు**




కర్నూల్ సిటీ పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిందని ఇచ్చిన హామీలు అన్ని అమలు చేశామని కూటమి పాలకులు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేస్తున్నారని అయితే వాస్తవం అందుకు విరుద్ధంగా ఉందని విమర్శించారు విజయోత్సవ సంబరాలు కాదు ఉద్యోగాలు ఎప్పుడు కల్పిస్తారో చెప్పాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు ప్రశ్నించారు బుధవారం స్థానిక సిఆర్ భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కె శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి పాలకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు విజయవంతంగా అమలు చేశామని విజయోత్సవ సభలు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన మండిపడ్డారు అవి విజయవత్సవ సభలు కాదని, రాష్ట్రంలో నిరుద్యోగులను వంచించిన సభలని ఆయన విమర్శించారు 2024 ఎన్నికలకు ముందు ప్రభుత్వ శాఖల్లో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు అవుతా ఉన్న ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ మినహాయించి ఏలాంటి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు, అదేవిధంగా రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎన్ని లక్షల ఉద్యోగాలు కల్పించారు ప్రజలకుతెలియజేయాలన్నారు, ఉద్యోగాలు కల్పించలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ ఇచ్చి రెండు సంవత్సరాల నుండి ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు, కూటమి పాలకులు విజయోత్సవ సభలు పెడుతూ పవన్ కళ్యాణ్ చంద్రబాబు ని, నారా లోకేష్ పవన్ కళ్యాణ్ ని, మిగతా మంత్రులు నారా లోకేష్ ని పొగడడం సరిపోతుంది తప్ప రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల గురించి ఏ ఒక్కరు కూడా మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు, నిరుద్యోగ సమస్య నుండి యువతను తప్పుదోవ పట్టించేందుకు రంగురంగుల పత్రిక ప్రకటనలతో ప్రచారం నిర్వహిస్తూ యువకులను రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అయితే కూటమి పాలకుల విధానాలను నిరుద్యోగులు ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని, ఓటమి నాయకులలు అసత్య ప్రకటనలతో ప్రజలను మోసం చేయలేరని కావున కూటమి పాలకులు అద్భుత కల్పన నుండి బయటకు వచ్చి నిరుద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాబిర్ భాషా, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, నగర నాయకులు అఖిల్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రశీగా ఉంచుకోవాలి

**☛ఉమ్మడి కర్నూలు జిల్లా ☛ముఖ్య కార్య నిర్వహణ అధికారి రమణారెడ్డిలి**



,

ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 17 పల్లె వెలుగు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి రమణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఉమ్మడి జిల్లా కర్నూలు ముఖ్య కార్య నిర్వహణ అధికారి రమణారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం మండలంలోని నల్లగట్ల, చింతకొమ్మదిన్నె గ్రామాల లో జరుగుతున్న స్వచ్ఛ పదం కార్యక్రమానికి హాజరై తనిఖీ చేశారు. ఎంపీడీవో నూర్జహాన్ తదితరులు ఉన్నారు.

# డ్రైవర్ గ్రేడ్-1గా పదోన్నతి పొందిన ఈ. శివప్రసాద్ రావు

యానాం,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- యానాం రీజినల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈ. శివప్రసాద్ రావు డ్రైవర్ గ్రేడ్-1గా పదోన్నతి పొందారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తన సుదీర్ఘ సేవాకాలంలో అంకితభావంతో విధులు నిర్వహించినందుకు గాను ఆయనకు ఈ పదోన్నతి లభించింది. ఈ. శివప్రసాద్ రావు పదోన్నతి పట్ల తోటి ఉద్యోగులు మరియు సహచరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ పదోన్నతి ఆయన వృత్తిపరమైన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- ప్రజల



సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం అందించేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేపట్టిన మన వార్డులో - మన ఆదిరెడ్డి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 43, 44 డివిజన్లలో రాత్రి బస చేసి, బుధవారం ఉదయం కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సేవలపై ప్రజలతో చర్చించారు. పర్యటనలో భాగంగా ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణ చర్యలకు ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే తన ధ్యేయమని, ప్రజలు సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టానని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి నేరుగా ప్రజల వద్దకు వచ్చి వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

# రాజమహేంద్రవరంలో కూటమి భాగస్వామ్య పక్షాల ఆత్మీయ సమావేశం

రాజమహేంద్రవరం,పల్లె వెలుగు బుధవారం జూన్ 17 :- ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో బుధవారం జనసేన, తెలుగుదేశం, బీజేపీ భాగస్వామ్య పక్షాల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రూడా చైర్మన్, తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. కూటమి బలోపేతం కోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తూర్పు గోదావరి జిల్లాలోని 8 నియోజకవర్గాల శాసనసభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు మరియు భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ఐక్యతను చాటిచెప్పారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది

# ఘనంగా రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం



రాజమహేంద్రవరం,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో జిల్లా స్థాయి రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వేగుళ్ల జోగేశ్వరరావు, ముప్పిడి వెంకటేశ్వర రావు, మద్దిపాటి వెంకటరాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడిపూడి సత్తిబాబు పాల్గొన్నారు. సభలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సాయం, పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆటో డ్రైవర్ల సేవా పథకం తమ జీవనోపాధికి ఎంతో తోడ్పడుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం ఆర్థిక భారాన్ని తగ్గించాయని లబ్ధిదారులు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వృత్తి విద్యా కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# కాకినాడకు మారిన ఎన్డీఏ కూటమి విజయోత్సవ సభ

కాకినాడ,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 18న ప్రత్తిపాడులో



నిర్వహించ తలపెట్టిన జిల్లా విజయోత్సవ సభ వేదిక మారింది. బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రత్తిపాడులో ఏర్పాట్లకు అంతరాయం కలగడంతో, ఈ సభను కాకినాడ కల్పనా సెంటర్‌లోని సూర్య కళామందిర్‌కు మారుస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ మార్పు నేపథ్యంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మరియు కాకినాడ ఆర్డీఓ తదితరులు కలిసి సభా వేదిక, పార్కింగ్ మరియు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సభ విజయవంతంగా నిర్వహించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను వారు ఆదేశించారు. రెండేళ్ల నమ్మకం--సంక్షేమం, అభివృద్ధితో స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు అడుగులు అనే నినాదంతో ఈ సభను నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులు, రోడ్లు, సాగునీరు మరియు పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించడమే ఈ సభ ప్రధాన లక్ష్యమని నేతలు తెలిపారు. అవినీతి రహిత సుపరిపాలన ఫలితాలను ప్రజల ముందు ఉంచడంతో పాటు, ఇచ్చిన హామీల అమలు తీరును ఈ వేదిక ద్వారా తెలియజేయనున్నారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు సంక్షేమ పథకాల లబ్ధిదారులు భారీ సంఖ్యలో తరలిరానున్నారు

## పల్లం పంచాయతీ సిబ్బంది పనితీరుపై ఎంపీడీఓ ప్రశంస

కాట్రేనికోన,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- కాట్రేనికోన మండలం



పల్లం గ్రామ పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రాజేశ్వర్ రావు సందర్శించారు. ఈ తనిఖీ సందర్భంగా ఉదయం 9.30 గంటలకే సిబ్బంది అందరూ విధులకు హాజరై శతశాతం హాజరు నమోదు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వర్ణ గ్రామంలో ప్రజలకు అందుతున్న పౌర సేవలపై ఆయన ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన సేవలను మరింత బాధ్యతగా, పారదర్శకంగా అందించాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, సంపూర్ణ జవాబుదారీతనంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగయ్య మరియు స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయంలోఎంపికైన విద్యార్థులు



జగ్గంపేటపల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- భూపతిపాలెం డాక్టర్ డి.ఎస్. రాజు ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయంలో సీట్లు సాధించి ప్రతిభ చాటారు. జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజేతలైన విద్యార్థులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రభుత్వ గురుకుల పాఠశాల స్థాయి నుంచి ఒకేసారి ఐదుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయానికి ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మరిన్ని విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దండు రవి కిరణ్, జి.ఎస్.డి.ఎస్.జి.వి. అప్పారావు, సింహాద్రి అభిషేక్, జాగు జ్యోతి సందీప్, యలమంచిలి చందులను ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. అశోక్ కుమార్, పాఠశాల నిర్వహణ సంఘం చైర్మన్ గల్లా రామచంద్రరావు, వైస్ చైర్మన్ అందె రాజీవ్ పాల్గొని విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, బివి సుబ్బారావు, వి ప్రేమ్ నాథ్, ఎస్ శ్రీను బాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ



కాట్రేనికోన,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- కాట్రేనికోన మండలంలోని దొంతికుర్రు మరియు పల్లం గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రాజేశ్వర్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మస్టర్లను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఉపాధి కూలీలకు వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించిన ఎంపీడీఓ, కూలీలకు వెంటనే వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పని ప్రదేశాల్లో ప్రాథమిక చికిత్స కిట్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని క్షేత్ర సహాయకులను ఆయన ఆదేశించారు. ప్రస్తుత ఎండల నేపథ్యంలో కూలీలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు వెల్లడించవద్దని ఆయన కూలీలకు అవగాహన కల్పించారు. నిబంధనల ప్రకారం పనులు జరగాలని, కూలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని పలు సూచనలు చేశారు

# పంట కాలువలోకి పల్టీకొట్టిన ఆటో



కాట్రేనికోన,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామం సమీపంలో బుధవారం ఉదయం ఆటో అదుపుతప్పి పంట కాలువలోకి పల్టీకొట్టింది. వివరాల ప్రకారం ఆటో డ్రైవర్ కాలాడి చిన్న తన ఆటోలో పోరా గ్రామం నుండి తాళ్లరేవుకు వెళు తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో కాలువలో నీరు తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ కాలాడి చిన్న స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తు డ్రైవర్‌కు ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు

# రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌తో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నవీన్, భేటీ

జగ్గంపేట,పల్లె వెలుగు:- బుధవారం జూన్ 17 :- తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు



మరియు రెండోసారి రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన సానా సతీష్ బుధవారం జగ్గంపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్‌తో కలిసి ఆయన స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ మరియు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సానా సతీష్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో భాగంగా జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు మరియు కేంద్రం నుండి రావాల్సిన నిధులపై వారు చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, కార్యకర్తల సంక్షేమంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను రాజ్యసభలో ప్రస్తావించాలని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కోర్పు సాయి తేజ, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, తోట రవి, తోట గాంధీ, భూపాలపట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, బోదిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు సహా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## “రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం”

# కార్యక్రమం ఘన విజయవంతం.



**ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా చర్యలు.**

- **ప్రజలకు చేరువైన సంక్షేమం.. వేగవంతమైన అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం.**
- **రాష్ట్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం : మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి.**
- **‘టీమ్ ఎఫర్ట్’తో జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా తీర్చిదిద్దుదాం - జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డిలు అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం” కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, పాణ్యం, ఆత్మకూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఎస్పీ సునీల్ షోరాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జిల్లా పరిపాలన యంత్రాంగం సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అధికారులు అందుబాటులో ఉండి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.**

రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. యువత ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు చేపట్టడంతో పాటు విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఆర్ అండ్ బి శాఖ ద్వారా విస్తృత స్థాయిలో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు లేని రహదారుల లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల జిల్లా ఆర్థికాభివృద్ధికి వ్యవసాయం, అనుబంధ రంగాలే ప్రధాన ఆధారమని, జిల్లా స్థూల ఆర్థికోత్పత్తి (జీడీపీ)లో దాదాపు 45 శాతం వాటా ఈ రంగాల నుంచే లభిస్తోందని తెలిపారు. గత రెండేళ్లలో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా 2.06 లక్షల మంది రైతులకు సుమారు రూ.400 కోట్ల ఆర్థిక సహాయం అందిందన్నారు. విత్తనాలు, ఎరువులు, ఇతర సబ్సిడీల రూపంలో వ్యవసాయ రంగానికి రూ.430 కోట్ల మద్దతు లభించిందని చెప్పారు. హార్టికల్చర్ అభివృద్ధికి 21 వేల హెక్టార్లలో రూ.156 కోట్ల వ్యయంతో కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్ కింద 8,816 మంది రైతులకు రూ.71 కోట్ల సబ్సిడీ అందించగా, పశుసంవర్ధక, మత్స్యశాఖల ద్వారా కూడా రైతులకు గణనీయమైన ప్రోత్సాహం లభించిందన్నారు. మొత్తంగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు గత రెండేళ్లలో రూ.600 కోట్లకు పైగా మద్దతు అందిందని కలెక్టర్ తెలిపారు తెలిపారు.**

ముఖ్యమంత్రి ఆశయమైన “వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్‌ప్రెన్యూర్” లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో 1,984 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించబడి రూ.58 కోట్ల పెట్టుబడులు ఆకర్షించాయని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గాల వారీగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలకు విశేష స్పందన లభిస్తోందని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాజిక భద్రతా పథకాల అమలులోనూ జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సదుపాయాలు, ఆటో డ్రైవర్లకు భరోసా పథకం, మహిళలకు స్త్రీ శక్తి కార్యక్రమం, దివ్యాంగులకు దివ్యాంగుల శక్తి వంటి పథకాల ద్వారా వేలాది మంది లబ్ధి పొందుతున్నారని చెప్పారు. “తల్లికి వందనం” పథకం ద్వారా 2.59 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.308 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థి మిత్ర కిట్లు వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా గత రెండేళ్లలో 58 వేల మందికి పైగా రోగులకు రూ.123 కోట్లకు పైగా వైద్య సహాయం అందిందని కలెక్టర్ వివరించారు.

***ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.313 కోట్లతో 306 రహదారి పనులు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా వందలాది గ్రామీణ రహదారి పనులు, జాతీయ రహదారుల అభివృద్ధి, తాగునీటి పథకాలు, నీటి వనరుల అభివృద్ధి, మున్సిపల్ మౌలిక వసతుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. జల సంరక్షణకు జలహారతి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ప్రతి నెలా 2.15 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్నామని, ఇందుకోసం నెలకు రూ.100 కోట్లు, సంవత్సరానికి రూ.1,200 కోట్లు, రెండేళ్లలో రూ.2,400 కోట్లు ఖర్చు చేస్తున్నా మని వివరించారు. అదేవిధంగా బీమా పథకాల ద్వారా 14.85 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరగా, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.118 కోట్లు వ్యయం చేశాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద రూ.60 కోట్లతో 2,103 పనులు చేపట్టినట్లు, డీఎంఎఫ్ నిధులతో ప్రతి నియోజకవర్గంలో క్యాస్కేడ్ నిర్మాణం, సుందరీకరణ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తేనే నంద్యాల జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లగలమని కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు.***

జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. సాంకేతికత వినియోగంలో భాగంగా డ్రోన్ పెట్రోలింగ్, సీసీటీవీ–360 వెబ్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపులో విశేష ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే 70 శాతానికి పైగా ఆస్తి దొంగతన కేసులను ఛేదించి, 85 శాతం ఆస్తులను రికవరీ చేసినట్లు వెల్లడించారు. గంజాయి నియంత్రణలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే అత్యల్ప వినియోగం కలిగిన జిల్లాల్లో ఒకటిగా నిలిచిందని, మహిళల భద్రత కోసం ‘ఆపరేషన్ దండాయం’ ద్వారా కేసులను వేగంగా విచారించి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి గత మూడు నెలల్లో 1,500 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పాటు మద్యం సేవించి భారీ వాహనాలు నడిపిన 17 మంది డ్రైవర్లను జైలుకు పంపినట్లు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు నిర్భయంగా 112 సేవలను వినియోగించుకోవాలని, సమాచారం అందిన 10 నిమిషాల్లోపు పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని స్పందించేలా వ్యవస్థను బలోపేతం చేసినట్లు ఎస్పీ తెలిపారు.








*నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ, గత రెండేళ్లలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడం, రైల్వేలు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రైతులకు సాగునీరు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తూ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.*

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్లు, తల్లి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరుతున్నాయని, అందుకే ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రగతికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువస్తున్నామని తెలిపారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, తుంగభద్ర జలాల విషయంలో సీఎం జోక్యంతో కేసీ కాలువకు నీటి విడుదల సాధ్యమైందని తెలిపారు. అలాగే గోరకల్లు రిజర్వాయర్ మరమ్మతులు, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు వివరించారు.

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహించడం, గ్రామాల స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, పెన్షన్ల పంపిణీలో ప్రజల ఇళ్లకు వెళ్లడం వంటి చర్యల ద్వారా పారదర్శక పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో సామాజిక పెన్షన్లను రూ.4,000కు పెంచడంతో పాటు వికలాంగులు, డయాలసిస్ రోగులు, మంచానికే పరిమితమైన వారికి అధిక ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి భారీ కేటాయింపులు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే నీటి కొరత ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు.

అంతకుముందు 19 ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ ప్రదర్శన స్టాళ్లను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఒడ్డు ప్రతాప్ రెడ్డి 6 వర్ధంతి వేడుకలు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసర వాయి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ సహకార సంఘం అధ్యక్షులు ఒడ్డు ప్రతాప్ రెడ్డి ఆరవ వర్ధంతి వేడుకలు పెసరవాయి గ్రామంలో గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంలోని అభిమానులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అయినా మన ముందు లేకపోయినా ఆయన జ్ఞాప జ్ఞాపకాలను ఎప్పుడు ఎల్లవేళలా ప్రజల మనసులలో ఆయన చేసిన మంచి కార్యక్రమాలను ఎల్లవేళలా ప్రతి ఒక్కరి అభిమానులను ఆదరించి పేద బలహీన వర్గాలను సేవలందించిన అత్యుత్తమ ఉన్నత శిఖరాలను ఎదిగి పార్టీ కోసం కార్యకర్తల కోసం తన వంతు కృషి చేసి ఎన్నో పదవుల అనుభవించిన మంచి మనిషికి ఎల్లవేళలా ప్రజలలో ఉండిపోయే విధంగా చేసిన ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ చెదిరిపోవని ఆయన సతీమణి ఒడ్డు లక్ష్మీదేవి మరియు ఆమె కూతురు ఒడ్డు ప్రశాంతి కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని నివాళులర్పించారు..

## ఏపీ మోడల్ స్కూల్ లో నాణ్యమైన విద్య... ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు.





రుద్రవరం. పల్లె వెలుగు :- రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ విలువల ఆధారిత బోధనపై విశ్వాసం ఉంచి ప్రముఖులు తమ పిల్లలను మా పాఠశాలలో చేర్పిస్తున్నారు. గవర్నమెంట్ డాక్టర్ హుసేని నాగేళ్ల చైతన్య స్కూల్ హెడ్‌మాస్టర్ ప్రసాద్ తమ పిల్లలను 6వ తరగతిలో ఏపీ మోడల్ స్కూల్ లో చేర్పించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలో చేర్పించడం అభినందనీయం. ఇది మా పాఠశాల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల కృషి మరియు విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం.

ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కుటుంబంలోకి ఆహ్వానిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్ కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com